


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జూన్ 10, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ...
## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ



- మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- తెలంగాణ కోర్టు కేసు వివరాలు దాచిపెట్టారని బీజేపీ అభ్యంతరం
- ఇది కేసు కాదని, కేవలం నోటీసు మాత్రమేనని వాదించిన కాంగ్రెస్
- గాంధేయవాద మహిళను చూసి బీజేపీ భయపడుతోందని కాంగ్రెస్ నేత విమర్శ

మధ్యప్రదేశ్ రాజ్యసభ ద్వివార్షిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ తరపున ఏకైక అభ్యర్థిగా బరిలో ఉన్న మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మంగళవారం తిరస్కరించారు. తెలంగాణ కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన సమాచారాన్ని ఆమె ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారంటూ బీజేపీ లేవనెత్తిన అభ్యంతరంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ కోర్టులో మీనాక్షి నటరాజన్‌పై ఒక పిటిషన్ దాఖలైంది. లైంగిక వేధింపులు, ప్రాణహాని బెదిరింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి మీనాక్షి రాజకీయ అండదండలు అందించారని ఎ.శ్రీలత అనే మాజీ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఈ విషయాన్ని నామినేషన్‌లో ప్రస్తావించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే, బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ నేత ఉమంగ్ సింఘార్ "బలవంతపు రాజకీయాలు"గా అభివర్ణించారు. మీనాక్షిపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, కేవలం కోర్టు నుంచి నోటీసు మాత్రమే అందిందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేసు నమోదైతేనే వివరాలు వెల్లడించాలి తప్ప, నోటీసుకు కాదని వాదించారు. ఇదంతా తన ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు చేస్తున్న రాజకీయ కుట్ర అని మీనాక్షి నటరాజన్ అన్నారు. "ఒక గాంధేయవాద మహిళను చూసి బీజేపీ భయపడుతోంది" అని ఉమంగ్ సింఘార్ ఎక్స్ వేదికగా విమర్శించారు. "వారి నినాదం 'నారీ వందన్', కానీ నైజం 'నారీ అపమాన్'.. ఇదే బీజేపీ అసలు స్వరూపం" అని దుయ్యబట్టారు. సత్యం, రాజ్యాంగం, ప్రజాభిప్రాయం శక్తితో తాము విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా కొనసాగుతుండడం తెలిసిందే.



# 'కోటి' సంపద సృష్టి

- ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భాగస్వాములు కావాలి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం కృషి
- మహిళాశక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మహిళా సంఘాలకు చెందిన 553 బస్సులు ఆర్టీసీకి అందజేత

హైదరాబాద్: మహిళలు సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలు, సంపద సృష్టికర్తలుగా ఎదిగేవిధంగా సముచితమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. వారిని రుణగ్రహీతల స్థాయి నుంచి ఆస్తుల యజమానుల స్థాయికి తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసిన 553 టీజీఎస్ఆర్టీసీ బస్సులను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సంక్షేమం నుంచి సంపద సృష్టి వైపు మహిళలను తీసుకెళ్లే ఆర్థిక విప్లవానికి ఈ బస్సులు చిహ్నాలుగా నిలుస్తాయని అన్నారు.

## మోదీ పాలనకు 12 ఏళ్లు...
## అమెరికా సెనేటర్ల నుంచి ప్రశంసల వర్షం

- 2104 నుంచి ప్రధానిగా కొనసాగుతున్న మోదీ
- భారత్ ప్రతిష్ఠను పెంచారని కొనియాడిన అమెరికా చట్టసభ సభ్యులు
- 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశారన్న సెనేటర్ కార్నిన్
- మోదీ పాలనలో భారత్ రూపురేఖలు మారాయన్న వ్యాపారవేత్తలు
- భారత్-అమెరికా సంబంధాలు ఎన్నడూ లేనంతగా బలపడ్డాయని కితాబు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం (12 ఏళ్లు) ఎన్నికైన ప్రధానిగా నిలవడంపై అమెరికా నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా చట్టసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులు మోదీ నాయకత్వాన్ని కొనియాడుతున్నారు. ఆయన హయాంలో భారత్ ప్రపంచ వేదికపై ఉన్నత స్థాయికి చేరడమే కాకుండా, అమెరికాతో సంబంధాలు చారిత్రక స్థాయిలో బలపడ్డాయని వారు పేర్కొంటున్నారు. ఈ మైలురాయిపై అమెరికా సెనేటర్ జాన్ కార్నిన్ స్పందిస్తూ మోదీకి అభినందనలు తెలిపారు. "140 కోట్ల ప్రజల నమ్మకాన్ని మూడుసార్లు గెలుచుకుని, 4,399 రోజులుగా

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్‌వి బెదిరింపు రాజకీయాలు

- సీఎం హోదాలో ఉన్న వ్యక్తి వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారు
- ముఖ్యమంత్రిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్
- రాష్ట్రానికి సంబంధించి నేను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నానని నిరూపించాలి
- అవసరమైతే మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధం
- ఆరు గ్యారెంటీల వైఫల్యం కప్పిపుచ్చుకునేందుకే నాపై విమర్శలు
- ధైర్యం ఉంటే హామీల అమలుపై

2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన

- కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి

2లో





## తెలంగాణలో ఒంటరి పోరే

- మీడియాతో చిట్‌చాట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- డీలిమిటేషన్ బిల్లుపై సీఎం రేవంత్ వ్యాఖ్యల్లో తీవ్రత లేదు
- నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లుపై కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని.. ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. తెలంగాణతోపాటు దక్షిణాది రాష్ట్రాలపైనా

## లక్ష డాలర్ల హెచ్1బీ ఫీజు రద్దు!

- స్వాగతించిన ఎన్నారై సంస్థలు
- ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న ప్రభుత్వం






## రాగానే దంచికొట్టింది
### సచివాలయం సమీపంలో ముంచెత్తిన వర్షం


- హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్..నగరవాసి నరకయాతన
- బండ్లగూడలో విద్యుత్ తీగ తగిలి ఇద్దరు మృతి

# విద్యార్థి దశలోనే విప్లవ భావాలు...
# ఎర్ర జెండా ఎత్తుకొని కార్మికుల సమస్యలపై పోరుబాట

**తల్లితండ్రులు సంపాదించిన తాపీ" తట్ట"**

**ఆస్తిపాస్తులు.! తాటి కమ్మల గుడిసె నివాసం..!**

**పొడుస్తున్న పొద్దు తో పోటీ పడుతూ.... నడుస్తున్న కాలంతో కుస్తీ పడుతూ... జిల్లా స్థాయికి ఎదిగిన కార్మిక నాయకుడు!**








యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో వెలిసిన ఎర్ర పుష్పం.! నిరుపేద కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ లోనే కమ్యూనిస్టు సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై కమ్యూనిస్టు భావాలను ఎంచుకున్న దుబ్బాక సంజీవ కు తల్లితండ్రులు సంపాదించిన ఆస్తి అంతస్తులు లేవు.."తాపీ, తట్ట, అవే తన ఆస్తిపాస్తులు" తాటి కమ్మల గుడిసె అతని నివాసం" పొడుస్తున్న పొద్దుతో పోటీపడి నడుస్తున్న కాలంతో కుస్తీపడి బతుకుతున్న దుబ్బాక సంజీవ జీవితం.! మేస్త్రి పని చేస్తూ కార్మికుల కర్షకుల జీవితాలను చదివి, వారి బతుకులు బాగుపడాలని, వారి తలరాత మార్చాలని పట్టుదలతో ఏఐటియుసి మెంబర్ గా మొదలైన వారి ప్రస్థానం.! ఏ ఐ టి యు సి నారాయణపూర్ మండల అధ్యక్షులుగా కార్మికుల కర్షకుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసిన దుబ్బాక సంజీవ నిత్యం కార్మిక ఉద్యమాల్లో పాల్గొంటూ నేడు యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక నాయకుడిగా ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకున్న యువ నాయకుడు దుబ్బాక సంజీవ ఒకవైపు పేదరికం అనుభవిస్తూ ఉద్యమాలు చేస్తూ కార్మిక నాయకుడిగా ఎదుగుతున్న సంజీవ రాష్ట్రం గుర్తించే కార్మిక నాయకుడిగా ఎదగాలని కోరుకుందాం

# మేము 18 గంటలు కష్టపడుతుంటే..
# హరీష్‌రావు అబద్ధాలు చెబుతున్నారు: భట్టి విక్రమార్క

**రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు**

**తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి**



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

# హైదరాబాద్‌లో
# భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ**

**ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా**


**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**



నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈదురు గాలుల ధాటికి రాంనగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముషీరాబాద్‌తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## మిత్రుడు ఢిల్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
# రెడ్‌స్టార్ సింగర్ సుక్క రామ్ నర్సయ్య

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ ధార్వి స్టూడియోలో ఇంటర్వ్యూకు వచ్చిన ప్రముఖ గాయకుడు రచయిత "రెడ్ స్టార్ " సుక్క రాం నరసయ్య తన మిత్రుడు ప్రముఖ రియాల్టర్ తండ వెంకటేష్ గౌడ్ (ఢిల్లీ) జన్మదినం సందర్భంగా వారికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరు చేసే వ్యాపారంలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు, నేటి యువతకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గణేష్ సాగర్, ధార్వి స్టూడియో అధినేత స్వామి, ధార్వి స్టూడియో మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష డాలర్ల ఫీజు.. తలబొప్పి కట్టింది

హెచ్1బికి ఎంపికైన వారు లక్ష డాలర్ల ఫీల్ చెల్లించాలని ఒక విధానాన్ని తెరపైకి తీసుకువచ్చింది. దీనిని దాదాపు 20 రాష్ట్రాల అటార్నీ జనరల్ తీవ్రంగా తప్పుపట్టారు. అదే కాదు పోస్ట్ అని కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాటిని జడ్జి విచారించారు. లక్ష డాలర్ల ఫీజు వసూలు చేయడం ఏంటని మండిపడ్డారు..అది పెనాల్టీ ఎలా అవుతుంది. అలా తీసుకోవడానికి మీరెవరు. అటువంటి విధానం అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం లేకుండా ఎలా సాధ్యమవుతుంది. అమెరికా అధ్యక్షుడు ఇటువంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని"కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. "కళాశాలలు.. ఆస్పత్రులు.. వంటి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగులను నియమించుకోవడానికి మా సామర్థ్యానికి మించి లక్ష డాలర్ల రుసుము చెల్లించాలంటే ఇబ్బందిగా ఉండేదని" ఆయా రాష్ట్రాలకు చెందిన అటార్నీ జనరల్స్ తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును కోర్టు తీవ్రంగా పరిగణించి.. ట్రంప్ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. ఇక జన్మలో లక్ష డాలర్ల రుసుము వసూలు చేయాలనే ఆలోచన ట్రంప్ మదిలో ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు.

# మొహర్రం ఊరేగింపునకు
# విస్తృత ఏర్పాట్లు: మంత్రి పొన్నం ప్రభాకర్

సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మొహర్రం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆశూర్‌ఖానాల వద్ద పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే హైమాస్ట్ లైట్లు, ప్రత్యేక విద్యుత్ దీపాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, మొబైల్ టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిన మంత్రి, ప్రధాన ఊరేగింపు ప్రారంభమయ్యే బీబీ–కా–ఆలం ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ఆశూర్‌ఖానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫేకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, మీర్జా రహ్మత్ బేగ్, వక్ఫ్ బోర్డు చైర్మన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) ఎండీ అశోక్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, వక్ఫ్ బోర్డు సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు
# ఏటీఎంలుగా మారాయి: రాంచందర్ రావు

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు––రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనపై విచారణకు
## బొకారో స్టీల్ ప్లాంట్ నుంచి త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు
## ::: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం. క్షతగాత్రులకు రూ. 10 లక్షల పరిహారం, చికిత్సకి అయ్యే ఖర్చు మొత్తం ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుంది. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం నాడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనా స్థలిని సందర్శించిన తరువాత అయన మీడియాతో మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు. కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షల అందుతాయి. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పిల్లల మాదిరి మృతుల పిల్లల చదువులు కొనసాగించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనపై విచారణకు బొకారో స్టీల్ ప్లాంట్ నుంచి త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు. విచారణ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం అందిస్తాం. స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలు, యాజమాన్య లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు తెలుసుకునేందుకు త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం అవుతామని అన్నారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు.. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ జరగకూడదన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని పవన్ కళ్యాణ్ అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రభుత్వం నియంత్రణ తీసుకురావాలి : బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 9 : విద్య అనేది కేవలం ఒక సేవ మాత్రమే కాదని, అది ప్రతి విద్యార్థికి ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్ పేర్కొన్నారు. ఈ మేరకు మధుకర్ మాట్లాడుతూ ఇటీవల ప్రైవేట్ పాఠశాలల్లో విపరీతంగా పెరుగుతున్న ఫీజులు మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఎన్నో త్యాగాలు చేస్తున్నప్పటికీ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఏటా ఇష్టానుసారంగా ఫీజులను పెంచడం వల్ల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి ఆటంకం కలిగించకుండా, ఫీజుల నిర్ణయంలో పారదర్శకత ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్యాయమైన ఫీజుల పెంపును అరికట్టేందుకు ప్రత్యేక నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేసి, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. విద్యా ప్రమాణాలను ఉన్నతంగా కొనసాగిస్తూనే, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే విధంగా ఫీజుల నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైన హక్కు కాకుండా, ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని గుండెల్లి మధుకర్ విజ్ఞప్తి చేశారు.విద్య కుటుంబాలకు శక్తినివ్వాలి కానీ, వారిని ఆర్థికంగా కుంగదీసే భారంగా మారకూడదని ఆయన స్పష్టం చేశారు.

## లంబాడీ అధికారులను టార్గెట్ చేస్తే సహించం...లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతాం ... డాక్టర్ కరాటే రాజు నాయక్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 9 ...తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ సమాజానికి చెందిన ఉన్నతాధికారులపై వరుసగా జరుగుతున్న ఏసీబీ దాడులు, విచారణల పేరుతో జరుగుతున్న పరిణామాలు గిరిజన సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయని తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ కరాటే రాజు నాయక్ పేర్కొన్నారు.తాజాగా ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ మోహన్ నాయక్‌పై జరిగిన ఏసీబీ చర్యల నేపథ్యంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే చట్టం అందరికీ సమానంగా అమలవుతుందా లేదా అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేపదే లంబాడీ అధికారుల పేర్లు మాత్రమే వార్తల్లోకి రావడం వల్ల గిరిజన సమాజంలో అనుమానాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజనులు, ముఖ్యంగా లంబాడీ వర్గానికి చెందిన అధికారులు, నాయకులు, ప్రజల పట్ల వివక్షపూరిత వైఖరి కనిపిస్తోందనే అభిప్రాయం సమాజంలో బలపడుతోందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం బలపడటంలో లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి రంగంలో లంబాడీలు తమ వంతు బాధ్యత నిర్వర్తించారని తెలిపారు. అయినప్పటికీ రాజకీయ, పరిపాలనా వ్యవస్థల్లో తగిన ప్రాధాన్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే భావన రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు, లంబాడీ నాయకులు తమ మౌనం వీడి సమాజానికి జరుగుతున్న అన్యాయంపై తమ వైఖరిని ప్రజలకు స్పష్టంగా చెప్పాలని ఆయన కోరారు. చట్ట అమలు పేరుతో ఒక వర్గాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారనే భావన కలిగించే చర్యలు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని అన్నారు. ఈఎన్‌సీ మోహన్ నాయక్ వ్యవహారంలో ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించాలని, గిరిజన ఉద్యోగులపై లక్ష్యంగా జరుగుతున్న చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లంబాడీ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యాన్ని నిర్లక్ష్యం చేసే ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ అంశాలపై చర్చించేందుకు, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించేందుకు రాబోయే ఆదివారం హైదరాబాద్‌లో లంబాడీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, ప్రముఖ యువజన నాయకులతో విస్తృత స్థాయి ఆత్మగౌరవ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ కరాటే రాజు నాయక్ వెల్లడించారు. సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## తెలంగాణకు కొత్త దిశ కావాలి.. ప్రజల ఆకాంక్షలకు జవాబు ఎప్పుడు?

### ...అభివృద్ధి వాదనల మధ్య అసలు సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం....

### డా. జితేందర్ రావు తనుగుల, సీనియర్ జర్నలిస్ట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 9...తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఆరోపణలు, ప్రత్యారోపణలు నిత్యకృత్యంగా మారాయి. అధికార పార్టీ తన పాలనా విజయాలను ప్రజల ముందుంచేందుకు ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే పనిలో ఉన్నాయి. అయితే ఈ రాజకీయ పోరాటంలో సామాన్య ప్రజల సమస్యలు ద్వితీయ స్థానానికి పరిమితం కాకూడదు. ప్రజలకు రాజకీయ వివాదాల కంటే తమ జీవితాల్లో కనిపించే మార్పులే ముఖ్యమైనవి.పట్టణ ప్రాంతాల్లో వేగవంతమైన అభివృద్ధి కనిపిస్తున్నప్పటికీ, ట్రాఫిక్ సమస్యలు, తాగునీటి కొరత, కాలుష్యం, పారిశుధ్య సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కొరత కారణంగా యువత పెద్దఎత్తున నగరాలకు వలస వెళ్తుండడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. విద్యారంగంలో నాణ్యత పెంపు అత్యవసరంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు నైపుణ్యాధారిత విద్యను అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచే దిశగా మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్య రంగం కూడా ప్రత్యేక శ్రద్ధ కోరుకుంటోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల విస్తరణ, వైద్య సిబ్బంది నియామకం, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవల అందుబాటు వంటి అంశాలు ప్రజల ఆరోగ్య భద్రతకు కీలకంగా మారాయి. ఆరోగ్య రంగంలో పెట్టుబడి అనేది వ్యయం కాదు, భవిష్యత్ సమాజంపై చేసే పెట్టుబడి.ప్రజాస్వామ్యంలో పౌరుల బాధ్యత కూడా అంతే కీలకం. ఓటు వేయడం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం, ప్రభుత్వ విధానాలను పరిశీలించడం, ప్రజా ప్రతినిధులను జవాబుదారులుగా నిలబెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత. చైతన్యవంతమైన పౌర సమాజమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది.భవిష్యత్తు తెలంగాణ నిర్మాణం కేవలం రాజకీయ నాయకుల చేతుల్లోనే లేదు. యువత, రైతులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, మేధావులు, మీడియా సహా ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరం. అభివృద్ధి అంటే కేవలం భారీ భవనాలు, రహదారులు మాత్రమే కాదు; ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగడమే నిజమైన అభివృద్ధి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రజలు కన్న కలలు ఇంకా పూర్తిగా సాకారం కాలేదనే భావన ఉన్నప్పటికీ, వాటిని నిజం చేసుకునే అవకాశాలు ఇప్పటికీ ఉన్నాయి. పారదర్శక పాలన, సమర్థవంతమైన పరిపాలన, అవినీతి నియంత్రణ, సమాన అవకాశాల కల్పన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలిచే సామర్థ్యం కలిగి ఉంది. 2026 తెలంగాణకు కేవలం మరో సంవత్సరం కాదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన సమయం. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే పాలన, బాధ్యతాయుత రాజకీయాలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చే పరిపాలన మాత్రమే రాష్ట్ర భవిష్యత్తును మరింత బలపరుస్తాయి. అభివృద్ధి వాదనల కంటే ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురాగల పాలనకే చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కుతుంది.

## నేషనల్ హైవే 65 పై భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 09 చౌటుప్పల్,నారాయణపూర్ మండల భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని నేషనల్ హైవే 65 పై భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేయడం జరిగింది.ఈ ర్యాలీ కి వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపినారు భవన నిర్మాణ కార్మిక సంఘం వారు ఈ కింది డిమాండ్స్ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి భవనక నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని ప్రతి కార్మికులకి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలి అలాగే ప్రతి కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినచో 20 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని ఒకవేళ అంగవైకల్యం కలిగినచో పదిలక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి. సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు సహజ మరణం చెందిన వారికి పది లక్షలు ఎక్స్రేషియో చెల్లించాలి పతి కార్మికుల ఇంట్లో కుమార్తె వివాహానికి లక్ష రూపాయలు ఇవ్వాలి. సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుని ఇంటిలో ప్రసూతి సమయాన 60000 చెల్లించాలి. సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను ఎత్తివేసి ప్రభుత్వమే కొనసాగించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లా మౌని రాములు, నరసింహా, సుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నెలికంటి నరసింహా, కలకుంట్ల శివకుమార్, వెంకటయ్య,భీమ కండ్ల శ్రీరాములు, మడారి మార్క్, సదానందం, నరసింహ, శ్రీను, జువ్వి యాదయ్య, లింగస్వామి,రే



ఖ, మల్లయ్య,ఉబ్బు యాదయ్య,జాజుల బిక్షపతి, గజ్జల రాజు,ఊదరి రామచంద్రం, బందేల ఈశ్వర్,బాతారాజు లక్ష్మయ్య, గోరిగే సోములు, ఆదిమూలం నందీశ్వర్,కొంగరి మారయ్య, జంగయ్య, గుణమోని శంకర్, దుర్గం గాలయ్య,సిరిపంగి దశరథ, తదితరులు పాల్గొన్నారు..

## 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలి...

### భవన నిర్మాణ సీనియర్ కార్మికుడు మలిగే కృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 09

చౌటుప్పల్,నారాయణపూర్ మండల భవన నిర్మాణ కార్మికులు చౌటుప్పల్ మండల కేంద్రంలోని భవన నిర్మాణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ సీనియర్ కార్మికుడు మలిగే కృష్ణ దండలు వేసి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మలిగే కృష్ణ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని ప్రతి కార్మికులకి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలి అలాగే ప్రతి కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినచో 20 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని ఒకవేళ అంగవైకల్యం కలిగినచో పదిలక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి. సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు సహజ మరణం చెందిన వారికి పది లక్షలు ఎక్స్రేషియో చెల్లించాలి పతి కార్మికుల ఇంట్లో కుమార్తె వివాహానికి లక్ష రూపాయలు ఇవ్వాలి. సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుని ఇంటిలో ప్రసూతి సమయాన 60000 చెల్లించాలి. సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను ఎత్తివేసి ప్రభుత్వమే కొనసాగించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ అధ్యక్షుడు గుణమోని రాములు ప్రధాన కార్యదర్శి నెలికంటి నరసింహా, కమిటీ సభ్యులు బొల్లా మౌని రాములు, నరసింహ, సుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్,కలకుంట్ల శివకుమార్, వెంకటయ్య,భీమ కండ్ల శ్రీరాములు, మడారి మార్క్, సదానందం, నరసింహ, శ్రీను, జువ్వి



యాదయ్య, లింగస్వామి,రేఖ, మల్లయ్య,ఉబ్బు యాదయ్య,జాజుల బిక్షపతి, గజ్జల రాజు,ఊదరి రామచంద్రం, బందేల ఈశ్వర్,బాతారాజు లక్ష్మయ్య, గోరిగే సోములు, ఆదిమూలం నందీశ్వర్,కొంగరి మారయ్య, జంగయ్య, గుణమోని శంకర్, దుర్గం గాలయ్య,సిరిపంగి దశరథ, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి:

### జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 9జూన్

20, 2026న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ నిర్వహణకు సంబంధించిన కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు తదితర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో న్యాయ వ్యవస్థ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.



# కౌలు రైతు ఆత్మహత్య

### కౌలు చేసిన పొలం దగ్గరనే ఆత్మహత్య

### పంట దిగుబడి తగ్గిందని, పెట్టుబడి అప్పులు తీర్చేది ఎలా...? అని బెంగ

వార్త మిర్రర్ జగిత్యాల జూన్ 9

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే కౌలు రైతు (దళిత రైతు) ఆత్మ హత్య చేసుకొని బలవన్మరణం చెందారు. కుటుంబీకులు, బుగ్గారం ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మానాల పెద్ద దుబ్బయ్య ( 60 ) అనే దళిత రైతు వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తుంటారు. బుగ్గారం గ్రామానికి చెందిన పలువురు రైతుల భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, పంట దిగుబడి కూడా తగ్గి పోయి అప్పుల పాలయ్యాడు.అప్పటికే అప్పుల బాధలతో సతమతం అవుతున్న ఆయన ఈ ఏడాది వరి పంట దిగుబడి చాలా తక్కువగా వచ్చిందని, పంట పెట్టుబడి బాకీలు, భూ యజమానులకు కౌలు డబ్బులు కూడా ముట్టే పరిస్థితి లేదని బెంగ పెట్టుకున్నారు. గత నాలుగైదు రోజులుగా తీవ్ర మనస్థాపం చెంది, నీరసంగా ఉంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జగిత్యాలకు పోయి వస్తానని ఇంట్లో వాళ్లకు చెప్పి ఇంటి నుండి బయలు దేరాడు. రాత్రి వరకు కూడా ఆయన ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం రాత్రి అతని ఆచూకీ కోసం కుటుంబీకులు ఎంత వెతికినా ఫలితం లభించలేదు. మంగళ వారం ఉదయం బుగ్గారం శివారు, చందయ్యపల్లి రోడ్డులో అతను కౌలుకు చేసిన పంట పొలాల సమీపంలోనే విగత జీవిగా శవమై కనిపించాడు. వెంటనే బుగ్గారం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జి.సతీష్ ఆ స్థలానికి చేరుకొని శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ సభ్యులను, బంధువులను, గ్రామస్తులను విచారించారు. మృతుడి కుమారుడు మానాల లక్ష్మి నారాయణ పిర్యాదు మేరకు వ్యవసాయం ద్వారా వచ్చిన నష్టాలతో అప్పులు పేరుకుపోయాయని, మనస్థాపం చెంది మాకు



ఎవరికీ చెప్పకుండా మా నాన్న ( మానాల పెద్ద దుబ్బయ్య) కౌలు చేసిన పొలాల వద్దకు వచ్చి గుర్తు తెలియని విష పదార్థాలను సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. వెంటనే పోలీసులు శవ పంచనామ నిర్వహించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. పోస్టు మార్టం అనంతరం లాంఛనాల ప్రకారం బుగ్గారంలో మానాల పెద్ద దుబ్బయ్య కు "అంతిమ యాత్ర" నిర్వహించి అంత్యక్రియలు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన రైతు మానాల పెద్ద దుబ్బయ్య కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్ళు, మనుమలు, మనుమరాండ్లు ఉన్నారు.

## భారీగా దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో ఎంతంటే..!

మార్కెట్ అస్థిరత ప్రస్తుతానికి కొనసాగవచ్చని

నిపుణులు భావిస్తున్నారు. దీర్ఘకాలిక బంగారం డిమాండ్ బలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో ధరలు హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇటీవలి తగ్గుదల ఆభరణాల కొనుగోళ్లను మరింత సరసమైనదిగా చేసినందున, పెళ్లిళ్లు, పండుగల.. దేశంలో బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. జూన్ 10న విడుదలైన తాజా గణాంకాల ప్రకారం, ప్రపంచ సంకేతాలు, దేశీయ డిమాండ్ కారణంగా బులియన్ మార్కెట్ స్వల్ప బలహీనత, స్థిరత్వం రెండింటినీ ఎదుర్కొంటోంది. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భారీగా దిగి వస్తున్నాయి. ఇటీవల తులం బంగారం ధర 1,60,000 దాటగా, ప్రస్తుతం భారీగా దిగి వచ్చింది.మార్కెట్ అస్థిరత ప్రస్తుతానికి కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీర్ఘకాలిక బంగారం డిమాండ్ బలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో ధరలు హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇటీవలి తగ్గుదల ఆభరణాల కొనుగోళ్లను మరింత సరసమైనదిగా చేసినందున, పెళ్లిళ్లు, పండుగల.. దేశంలో బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. జూన్ 10న విడుదలైన తాజా గణాంకాల ప్రకారం, ప్రపంచ సంకేతాలు, దేశీయ డిమాండ్ కారణంగా బులియన్ మార్కెట్ స్వల్ప బలహీనత, స్థిరత్వం రెండింటినీ ఎదుర్కొంటోంది. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భారీగా దిగి వస్తున్నాయి. ఇటీవల తులం బంగారం ధర 1,60,000 దాటగా, ప్రస్తుతం భారీగా దిగి వచ్చింది.



# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా



వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ!

బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఅస్త్రష్ట్ర-జూతీవంబతీవ ఎశీఎజూతీవంఱశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (ౕతీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీఝఎవస ౕతీబష్ఠబతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలిసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ృవతీంశీఝశ్రీ ాశ్మీఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా ~~జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే~~ ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు




లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ంవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన

## అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం

భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ఢమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,